


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

ఫిబ్రవరి 26- మార్చి 04 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 56 | పేజీలు : 8

## పరిశీలనాత్మక దృక్పథమే

# ఆవిష్కరణలకు నాంది

**ప్రసిద్ధ శాస్త్రవేత్తల సక్సెస్‌లన్నీ ఈ కోవకు చెందినవే**

**విద్యార్థులు సైంటిఫిక్ యాటిట్యూడ్‌ను అలవరచుకోవాలి**

**రైట్ క్వశ్చన్‌కు.. రైట్ ఆన్సర్ అన్వేషించేలా ఆలోచనలు ఉండాలి**

**సర్ సీవీ రామన్ ఏయూ అలుమ్నీ కావడం గర్వకారణం**

**ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి**

**ఏయూలో ఘనంగా జాతీయ సైన్స్ డే ఉత్సవాలు**










**ఏయూ న్యూస్, (ఫిబ్రవరి-మార్చి) :** పరిశీలనాత్మక దృక్పథంతోనే ఆవిష్కరణలకు నాంది ఏర్పడుతుందని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడి ప్రసాదరెడ్డి అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జాతీయ సైన్స్ డే ఉత్సవాలను ఫిబ్రవరి 28న వీసీ ప్రసాదరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భం గా బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెషన్ సెంటర్లో జరిగిన ఈ వేడుకల్లో వీసీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సైన్స్ విద్యార్థులు నేర్చుకోవాలనే తపన తప్పనిసరిగా పెంపొం దించుకోవాలన్నారు. సైన్స్ విద్యార్థులు ప్రతి అంశాన్ని సైంటిఫిక్ కోణంలో చూడాల న్నారు. ప్రకృతిలోని ప్రతి విషయాన్ని, ప్రతి వస్తువునూ పరిశోధనాత్మక కోణంలో చూసినప్పుడే విద్యార్థుల్లో కొత్త ఆలోచ నలు, కొత్త ప్రశ్నలు రేకెత్తుతాయని చెప్పారు. వాటి పరిష్కారం దిశగా విద్యార్థులు చేసే కృషి సరికొత్త ఆవిష్కరణలకు నాంది పలుకు తుందన్నారు. ప్రసిద్ధ శాస్త్రవేత్తల సక్సెస్ ఫుల్ ఆవిష్కరణలన్నీ ఈ విధంగా జరిగినవే నన్నారు. సైన్స్ విద్యార్థులు సైంటిఫిక్ ఏటిట్యూడ్‌ను కలిగి ఉండాలన్న ఆయన ఈ దిశగా ప్రతి విషయాన్ని పరిశోధనాత్మకంగా, పరిశీలనాత్మకంగా చూడాలన్నారు. ప్రతి విద్యార్థిలోనే నిత్యం కొత్త విషయాలు తెలుసుకోవాలనే తపన

తరువాయి 2లో

## వేడుక ఏదైనా..

# వేదిక ఆంధ్ర విశ్వవిద్యాలయం

రాష్ట్ర ప్రభుత్వ వేడుక ఏదైనా అందులో ఆంధ్ర విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషిస్తుంది. విశాఖ వేదికగా జరిగే ప్రతిష్మాత్మక కార్యక్రమాలకు తన వంతు భాగస్వామ్యం అందిస్తూ రాష్ట్ర ప్రగతిలో భాగస్వామిగా నిలిస్తోంది. గత కొన్నేళ్లుగా ఈ సహకారం మరింత విస్తృతం అయ్యింది. వర్సిటీలో నిరుపయోగంగా ఉన్న భూములను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పిలుపుతో దాతలు డాక్టర్ ఏసుపాదం, రామకృష్ణంరాజులు వినియోగంలోకి తీసుకురావడం మరింత కలిసొచ్చింది. వీరి సహకారంతో వర్సిటీలో మరో 80 ఎకరాల సువిశాల మైదానం ఆవిర్భవించింది. వీటి వినియోగం ద్వారా ప్రతిష్టాత్మక కార్యక్రమాలన్నింటా ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రభుత్వానికి భాగస్వామిగా నిలుస్తోంది.

**ప్రభుత్వానికి వెన్నెముకగా నిలుస్తున్న ఏయూ వనరులు**

**అందుబాటులోకి వచ్చిన 80 ఎకరాల సువిశాల మైదానాలు**

**దాతల సహకారంతో అభివృద్ధి చేసిన వీసీ ప్రసాదరెడ్డి**

**రాజధాని తరలిరానున్న వేళ కలిసిరానున్న వర్సిటీ సేవలు**

వివరాలు 3లో



శాశ్వత ప్రాతిపదికన ఏయూ ఏర్పాటు చేసిన హెలిప్యాడ్



జీఐఎస్-2023 కోసం ఏయూ మైదానంలో ఏర్పాట్లు

# పరిశీలనాత్మక దృక్పథమే ఆవిష్కరణలకు నాంది




▶▶ మొదటి పేజీ తరువాయి

నిత్యం పెంపొందించుకోవాలన్నారు. రైట్ క్వశ్చన్‌కు రైట్ ఆన్సర్ కనుగొనడమే లక్ష్యంగా విద్యార్థుల ఆలోచనలు ఉండాలన్నారు. సమాజంలో కనిపించే సమస్యలకు సమాధానాలు వెతికే క్రమంలోనే సర్ సీవీ రామన్ వంటి ప్రసిద్ధ శాస్త్రవేత్తలు ఎన్నో ఆవిష్కరణలు చేశారన్నారు. ఈ దిశగానే విద్యార్థుల దృక్పథం ఉండాలన్నారు. యువ మేథా శక్తికి పరిమితి లేదన్న ఆయన జీవితంలో ఎదగాలనే విద్యార్థులు ఆలోచనలకు ఎలాంటి పరిమితి పెట్టుకోకూడదని సూచించారు. సమాజంలోని అంశాలనే ఆవిష్కరణలుగా మార్చాలన్నారు. ప్రతి సైంటిఫిక్ థియరీ వెనుక ఒక చరిత్ర, ఒక విశిష్టత కలిగిన కథాంశం ఉంటుందన్నారు. ప్రపంచం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్న ఆయన వర్సిటీ వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలు దిశగా విద్యార్థులు ఎదగాలన్నారు. వర్సిటీలో చదివిన ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించి బయటకు వెళ్లాలనే లక్ష్యంతో వర్సిటీ యంత్రాంగం పనిచేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం గౌరవ అతిది కేవీవీ రాజును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య సమత, ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య కిషోర్ బాబు, ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరావు, పలువురు డీన్స్, డైరెక్టర్స్, పలు విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. సైన్స్ కళాశాల పరిధిలోని పలు విభాగాలకు చెందిన విద్యార్థులు పాశ్చాత్య నృత్యాలతో పాటు పలు వినోదాత్మక స్క్రిప్ట్‌లు ప్రదర్శించి అలరించారు. అనంతరం పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన వివిధ విభాగాలవిద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలన్నారు.

### విభాగ పరిసరాలను శుభ్రం చేయాలి

వారంలో రెండు సార్లు విద్యార్థులు తమ విభాగ పరిసరా లను శుభ్రం చేసుకోవాలని వీసీ సూచించారు. వర్సిటీ పరిశుభ్రతకు యంత్రాంగం పెద్ద పీట వేస్తుందన్న ఆయన దీనికోసం ప్రత్యేక విభాగాల ద్వారా సేవలందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు వర్సిటీని పూర్తి పరిశు




భ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు వారి వారి విభాగాలను, విభాగ పరిశరాలను వారంలో రెండు సార్లు పరిశుభ్ర పరుచుకొనే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. విభాగాల పరిశుభ్రతతో వర్సిటీ మరింత సుందరంగా మారుతుందన్నారు.

## ఎంచుకున్న విజన్ కీలకం




విద్యార్థులు వారి కెరీర్ ఏ అంశాన్ని ఎంచుకుంటున్నారు అనేది అత్యంత కీలకమని గౌరవ అతిథి అజినోమోటో బయో ఫార్మా సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, ఏయూ పూర్వ విద్యార్థి కేవీవీ రాజు అన్నారు. ఫార్మా, కెమికల్స్, ఫిజిక్స్ లో భవిష్యత్తు సాంకేతిక రంగాలను ప్రభావితం చేసే అంశాలను ఎంచుకోవాలన్నారు. భవిష్యత్తును ప్రభావితం చేసే ఇన్నోవేషన్ పై విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. సమాజానికి ఉపయుక్తమైన ప్రతి ఆవిష్కరణ కీలకమైనదే అన్నారు. చిన్న చిన్న అంశాలపై విద్యార్థులు స్మాల్ ఇన్నోవేషన్ అనే భావనతో ఉండకూడదని సూచించారు. సాంకేతిక రంగానికి రామన్ ఎఫెక్ట్ పెద్ద ఎత్తున ఉపకరించిందన్నారు. భవిష్యత్తును ప్రభావితం చేసే ఆవిష్కరణ పై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం చదువుకున్నందుకు గర్వపడుతున్నాను అన్న ఆయన వర్సిటీకి సేవలందించేందుకు సదా సిద్ధంగా ఉంటానన్నారు.

## వన్ ఆఫ్ ద బెస్ట్ సైన్స్ కాలేజి




దేశంలోని వన్ ఆఫ్ ద బెస్ట్ కాలేజీలో ఆంధ్ర విశ్వవిద్యాలయం లోని సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీ ఒకటని ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాసరావు అన్నారు. సైన్స్ డే వేడుకల్లో భాగంగా భవిష్యత్తు లక్ష్యాలపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. భారతీయ శాస్త్ర సాంకేతిక రంగంలో ఒక మైలురాయిగా నిలిచిన సర్ సివి రామన్ ను విద్యార్థులు రోల్ మోడల్‌గాతీసుకోవాలన్నారు. 1928లో రామన్ ఎఫెక్ట్ ద్వారా ఆయన ప్రపంచానికి అందించిన సేవలు వెలకట్టలేనివి అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సర్ సివి రామన్ పరిశోధనలు చేయడం, వర్సిటీ అలూమ్నిగా ఆయన నిలవడం ఏయుకు గర్వకారణం అన్నారు. ఆయన తిరిగిన ఈ నేల, వర్సిటీ ప్రాంగణం నుంచి విద్యార్థులు ఎంతో స్ఫూర్తి నొందాలి అన్నారు. ఎకానమీలోనే కాకుండా సైన్స్ లోను ఇండియా సూపర్ పవర్ గా ఎదుగుతుందన్నారు. ప్రపంచంలోనే అనేక ప్రఖ్యాత కంపెనీలకు సీఈవోలుగా ఇండియన్స్ నిలవడమే ఎందుకు నిదర్శనం అన్నారు. ఈ దిశగా మరింతమంది విద్యార్థులు ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. సొసైటీ, హ్యూమన్ డెవలప్మెంట్ అంశాల్లో ఆవిష్కరణ చేయాలని విద్యార్థులకు సూచించారు.

## ఉత్సాహంగా సైన్స్ డే సెలబ్రేషన్స్



ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో సైన్స్ డే ఘనంగా జరిగింది. నోబుల్ బహుమతి గ్రహిత సర్ సి.వి. రామన్ పరిశోధన ఫలితాన్ని ధృవపర్చిన రోజున సైన్స్ డే ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించింది. ఈనేపథ్యంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వారి సూచనలు మేరకు వర్శిటిలో ఈ సైన్స్ డే నిర్వహించడంతో పాటు 2 వేల మంది విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలిని కూడా నిర్వహించారు. వైస్ చాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి అకడమిక్ మంచి ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించే విధంగా ప్రోత్సాహం కల్పించారు. ఏయూ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు న్నివిభాగాలను ప్రోత్సహం కల్పించి సైన్స్ డే వేడుకలు విజయవంతగా నిర్వహించే విధంగాచేసారు. మహానీయులు సర్ సి.వి రామన్‌విద్యార్థులకు ఆర్శనీయుడు. సైన్స్ పట్ల విద్యార్థులకు ఉన్న అభిమానం ఈ ర్యాలి ద్వారా ఎంతో ఉపయోగపడింది విద్యార్థుల్లో సైన్స్ అంటే ఎంత ఇష్టమో తెలిసింది. విద్యార్థులు సైన్స్ పై ప్రతిభ సాధించి మంచి పరిశోధనలతో ముందుకు నడవాలి.

**కెప్టెన్ ఆచార్య ఎన్.రామకృష్ణ, ఏయూ**

## సర్ సి.వి. రామన్ స్ఫూర్తితో ముందడుగు



ఏయూ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఫిబ్రవరి 28 న సైన్స్ డే ను నిర్వహిస్తున్నారు. భౌతిక శాస్త్రవేత్త సి.వి. రామన్ ఎఫెక్ట్‌ను 1930 లో కనిపెట్టారు. డిసెంబరులో రామన్ కు నోబెల్ బహుమతి లభించింది. ఆయన పరిశోధనకు ప్రతిఫలంగా భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో సత్కరించింది. ఈ నేపథ్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. భారతరత్న దేశవ్యాప్తంగా అత్యుత్తమ పురస్కారం ఇది జనవరి 2 న 1954లో భారత దేశ ప్రధమ రాష్ట్రపతి డాక్టర్. రాజేంద్రప్రసాద్ స్థాపించారు. ఈ పౌర పురస్కారం కళలు, సాహిత్య, విజ్ఞాన, క్రీడా రంగాలలో అత్యుత్తమ కృషికి ప్రధానం చేస్తారు. నోబుల్ బహుమతులు బౌతిక శాస్త్రంలో, రసాయన శాస్త్రంలో, సాహిత్యంలో వైద్య శాస్త్రంలో కృషి చేసిన శాస్త్రవేత్తలకు ప్రపంచశాంతికి కృషి చేసిన మహానుభావులకు ప్రతి ఏడాది బహుకరిస్తారు. ఇంత ఘనమైన బహుమతి భారతదేశ శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ రావడం ప్రశంసనీయం.

**ఎ. వరప్రసాద్ ఎంఎస్సీ ద్వితీయ సంవత్సరం**

## సర్ సి.వి. రామన్ ఆదర్శనీయులు



"భౌతిక శాస్త్రవేత్త నోబుల్ బహుమతి గ్రహిత సర్ సి.వి. రామన్ ఆదర్శనీయులు. సైన్స్ విద్యార్థులు అందరూ ఆయనను ఆదర్సంగా తీసుకోవాలి. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ చేయడం చాలా అదృష్టంగా బావిస్తున్నాను. సి.వి. రామన్ వంటి మహానీయులు సైన్స్ లో ప్రతిభ సాదించి శాస్త్రవేత్తగా రాణించి నోబుల్ బహుమతి సాదించారు. ఆయనను ప్రతి ఏడాది స్మరించుకోవాల్సి ఉంది. సైన్స్ లో ప్రతిభ సాదించిన వారు ఉన్నత శిఖరాలు అదిరోహిస్తారు.

**డి. ఉపేంద్ర ఎంఎస్సీ ఏయూ**

## ఆవిష్కరణలపై దృషిసారిస్తాం



ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా ఫిబ్రవరి 28 న సైన్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి గార్కి, ఏయూ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావుగారు, తదితర ఆచార్యులకు వందనం. సైన్స్ డే పురస్కరించుకుని విద్యార్థులకు క్రీడలు, తోపాటు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

**ఎం. ఉదయ్ కుమారి ఎంఎస్సీ ద్వితీయ సంవత్సరం ఏయూ**

## సర్ సి.వి.రామన్ ను స్మరించు కోవాలి



ప్రతి ఏడాది శాస్త్రవేత్త సి.వి. రామన్ ను స్మరించుకోవడం సైన్స్ విద్యార్థులకు అవసరం నోబుల్ బహుమతి సాదించి దేశానికే పేరు తెచ్చారు. రామన్ ఎఫెక్ట్ గుర్తించిన రోజున సైన్స్ డే నిర్వహించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా ఆంధ్రవిశ్వవిద్యాలయంలో సైన్స్ చదివి ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానాలను అదిరోహించారు. మేము కూడా సైన్స్ లో ప్రతిభ సాదించి ఉన్నత స్థానాలు అదిరోహించాలనే ధ్యేయంతో ముందుకు వెళుతున్నాం.

**ఓ. ఎం. త్రిభువని, ఎంఎస్సీ ఏయూ**

# వేడుక ఏదైనా... వేదిక ఆంధ్ర విశ్వవిద్యాలయం




## ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు వేదికగా..

రాష్ట్ర ప్రభుత్వం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే అన్ని కార్యక్రమాలకు నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయం వేదికగా నిలుస్తుంది. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద నగరంగా విశాఖ నగరపాలక సంస్థ ఆవిర్భవించిన విషయం తెలిసిందే. నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అన్ని ప్రతిష్టాత్మక కార్యక్రమాలు విశాఖలో జరుగుతుండగా వాటికి ఆంధ్ర విశ్వవిద్యాలయం వెన్నుదన్నుగా నిలుస్తోంది. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి నార్త్ క్యాంపస్ లో సువిశాలమైన మైదానం ఉంది. అయితే వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వర్సిటీ వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా నార్త్ క్యాంపస్ మైదానాన్ని అనుకొని నిరుపయోగంగా ఉన్న మరో 80 ఎకరాలను ప్రత్యేక మైదానంగా తీర్చిదిద్దారు. దీంతో నగరంలో మరెక్కడా లేని విధంగా సువిశాలమైన మైదానం ఏయులో ఆవిర్భవించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశాఖ జిల్లా యంత్రాంగం నిర్వహించే అన్ని రకాల ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు వేదికగా నిలుస్తూ ఈ మైదానాలు పెద్ద ఎత్తున సేవలందిస్తున్నాయి. గత ఏడాది చివరిలో జరిగిన భారత ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మేట్ ఎందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. దీంతో పాటు ఆంధ్ర విశ్వవిద్యాలయం బీచ్ రోడ్ లో నిర్మించిన ఏయూ కన్వెన్షన్ సెంటర్ సైతం ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు వేదికగా నిలుస్తూ ప్రభుత్వ ప్రగతిలో వర్సిటీని భాగస్వామిగా నిలుపుతోంది. అంతేకాకుండా రాష్ట్ర పరిపాలన రాజధానిగా అవతరించనున్న విశాఖ మహా నగరానికి తరలివచ్చే ప్రముఖుల కోసం ఆంధ్ర విశ్వవిద్యాలయం శాశ్వత ప్రాతిపాదికన హెలిపాడ్ ను అందుబాటులోకి తేవడం వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ముందస్తు విజన్ కు నిదర్శనంగా నగర మేధావి వర్గాలు కొనియాడుతున్నాయి.

## వీసీ పిలుపుతో తీర్చిదిద్దారు :

ఆంధ్ర విశ్వవిద్యాలయం వనరుల అభివృద్ధిలో దాతృత్వాన్ని చాటుకున్న మానవతా వాదులుగా డాక్టర్ ఏసుపాదం, యు.రామకృష్ణంరాజులు నిలిచారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంగణం ఆధునీకరణకు సహకారం అందించాలంటూ విసి ఆచార్య ప్రసాదరెడ్డి ఇచ్చిన పిలుపుతో వీరు అందించిన సహకారానికి అనతికాలంలోనే వర్సిటీలో ఎన్నో మైదానాలు, ఉద్యానవనాలు ఆవిర్భవించాయి. ముఖ్యంగా వర్సిటీ నార్త్ క్యాంపస్ లో నిరుపయోగంగా, ఆ సాంఘిక కార్యకలాపాలకు నెలవుగా ఉన్న 80 ఎకరాల మైదానాన్ని వీరు అభివృద్ధి చేసిన తీరు పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. 8 జెసిబి లు, పదుల సంఖ్యలో ట్రక్కులు వినియోగించి వీరు కొన్ని నెలలుగా అందించిన సేవలు నేడు వర్సిటీపై ప్రశంసలకు కారణం అవుతున్నాయి. వర్సిటీ నుంచి రూపాయి ఆశించకుండా వీరు అందించిన సేవలను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పలు సందర్భాల్లో వెల్లడించడంతో పాటు వీరు దాదాపు రూ.18 నుంచి రూ.20 కోట్లు విలువచేసే అభివృద్ధి, ఆధునీకరణ పనులు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అంతేకాదు గత ఏడాది డిసెంబర్లో ఏయూ పూర్వ విద్యార్థుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టెక్ దిగ్గజం, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేతుల మీదుగా డాక్టర్ ఏసుపాదం, యు.రామకృష్ణం రాజులను సత్కరించి వారి సేవలపై అభిమానాన్ని చాటారు. ఇలా వారి సేవల ద్వారా నార్త్ క్యాంపస్ లో అందుబాటులోకి వచ్చిన మైదానం నేడు ప్రభుత్వ ప్రతిష్టాత్మ కార్యక్రమాలకు మైలురాయిగా నిలుస్తోంది. దీంతో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పిలుపుతో ప్రభుత్వ కార్యక్రమాల్లో వర్సిటీ భాగస్వామ్యాన్ని పెంచే విధంగా వీరు మైదానాలను అందుబాటులోకి తీసుకురావడం పట్ల అభినందనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజధాని విశాఖకు తరలి రానున్న వేళ యూనివర్సిటీ మౌలిక వనరులు ప్రభుత్వ ప్రగతికి మరింత దోహదం చేస్తాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.








## యుక్తి-23లో ఏయూ విద్యార్థుల ప్రతిభ



**ఏయూ న్యూస్, (ఫిబ్రవరి-మార్చి) :** యుక్తి-23 లో ఏయూ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాలలో విజయం సాధించారు. తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో త్యాగరాజన్ స్కూల్ ఆఫ్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో యుక్తి-23 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజిమెంట్ విద్యార్థులు ఎం స్వర్ణలత, కె.వి.వైష్ణవి, కె. ఆశిష్, ఎన్.భరత్‌కుమార్ పాల్గొన్నారు. వివిధ విభాగంలో విజయం సాధించారు. ఈ మేరకు విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.రవి, ప్రొఫెసర్ వి. కృష్ణమోహన్, డాక్టర్ ఎస్ రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎకనమిక్స్ విభాగంలో కెరీర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం



ఏయూ న్యూస్, పిబ్రవరి-మార్చి) : ఆంధ్రా యూనివర్సిటీలోని కామర్స్ విభాగంలో కెరీర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. గంగవరం పోర్టు రిటైర్డ్ సీఈఓ, ఫార్మర్ డీసీపి నందూరి సాంబశివరావు(ఐపీఎస్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఆంధ్రా యూనివర్సిటీలో చదివిన వీవరాలు, అనుభవాలను వివరించారు. విద్యార్థులు గోల్ ఉండాలని దానిని సాధించడానికి నిరంతరం కృషి చేయ్యాలని సూచించారు. ఎప్పుడైతే మనం చదివే విషయం పూర్తిగా అర్థం అవుతుందో అప్పుడే అది చదవడం పూర్తైనట్లు అని తెలిపారు. ఆయన సివిల్ సర్వీసెస్‌లో సక్సెస్ అయ్యేందుకు అవసరమైన టిప్స్ తెలిపారు. ఎకనమిక్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ పుల్లారావు ప్రారంభోపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి.నాగరాజ, డాక్టర్ లిల్లీ గ్రేస్, డాక్టర్ డి ఆశాలత, డాక్టర్ వి.వి.ఎస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## ఈ వారం డాక్టరేట్లు

### న్యాయ శాస్త్రంలో సాయిలక్ష్మికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, (ఫిబ్రవరి-మార్చి) :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని న్యాయ శాస్త్రంలో జి. సాయిలక్ష్మికి డాక్టరేట్ లభించింది. ఆచార్య వి.విజయలక్ష్మి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను సాయిలక్ష్మికి డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభనందనలు తెలిపారు.

### వృక్షశాస్త్రంలో శ్రీలక్ష్మికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, (ఫిబ్రవరి-మార్చి) :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని వృక్షశాస్త్రంలో బండారు శ్రీలక్ష్మికి డాక్టరేట్ లభించింది. ఆచార్య బి. సుజాత పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను శ్రీలక్ష్మికి డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభనందనలు తెలిపారు.

### మహిళా దినోత్సవం బ్రోచర్ ఆవిష్కరించి వీసీ



**ఏయూ న్యూస్, (ఫిబ్రవరి-మార్చి) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా మార్చి 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని తెలుగు విభాగం మరియు సమైక్య భారతి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆంధ్రవిశ్వకళాపరిషత్ డా బి అర్ అంబేద్కర్ అసెంబ్లీ హాల్ లో నిర్వహిస్తున్నట్లు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తెలియజేసారు. ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చేతులు మీదుగా మహిళా దినోత్సవం బ్రోచరును ఆవిష్కరించారు.

### బోటనీ విభాగంలో సాత్విక మనోజ్ఞకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, (ఫిబ్రవరి-మార్చి) :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో బోటనీ విభాగానికి చెందిన బి సాత్విక మనోజ్ఞకు డాక్టరేట్ లభించింది. ఆచార్య పి.కె. రత్నకుమార్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను సాత్విక మనోజ్ఞకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు. విభాగం ఆచార్యులు, తోటి పరిశోధకులు, కుటుంభ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

### ఆర్ట్స్ అండ్ కామర్స్ విభాగంలో రమణీలతకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, (ఫిబ్రవరి-మార్చి) :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని కాలేజి ఆర్ట్స్ అండ్ కామర్స్‌లోని స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగంలో పరిశోధక విద్యార్థి పి.రమణీలతకు డాక్టరేట్ లభించింది. ఆర్ధ శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ అప్పారావు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను రమణీలతకు పీహెచ్‌డీ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్గి తన ఛాంబర్‌లో రమణీ లతకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

### హిందీలో విజయకుమారికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, (ఫిబ్రవరి-మార్చి) :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని హిందీ విభాగంలో కె. విజయకుమారికి డాక్టరేట్ లభించింది. ఆచార్య .సత్యనారాయణ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను విజయకుమారికి డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభనందనలు తెలిపారుయ అనంతరం హిందీ విభాగం,పరిశోధకులు, ఆచార్యులు, విద్యార్థులు, నాన్ టీచింగ్ స్టాఫ్ అభినందనలు తెలిపారు.

# ఏయూ సైన్స్ కళాశాల విద్యార్థులు ర్యాలీ








**ఏయూ న్యూస్, (ఫిబ్రవరి-మార్చి) :** జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రవిశ్వవిద్యాలయంలో సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఏయూ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి ఆధ్వర్యంలో ఈనెల 28 ఉదయం సైన్స్‌కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఏయూ ప్రధాన పరిపాలన భవనం వద్ద ఏయూ వీసీ ఆచార్యపి.వి.జి.డి. ప్రసాదరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలి ఫిజిక్స్ విభాగం వరకూ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థుల ప్లకార్డులు చేత పట్టుకుని సైన్స్ యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ నినాధాలు చేసారు. నోబుల్ బహుమతి గ్రహిత సి.వి రామన్ ను శాస్త్రవేత్తను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ ర్యాలి కి ముందు నోబుల్ బహుమతి గ్రహిత, శాస్త్రవేత్త సి.వి. రామన్ విగ్రహానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పూలమాల వెసి వందనం చేసారు. అనంతరం రెక్టార్ ఆచార్య కె. సమత, ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య కిశోర్ బాబు సి.వి. రామన్ విగ్రహానికి పూలమాలలు వేసారు. ఈ ర్యాలిలో సైన్స్‌కళాశాలకు చెందిన రెండువేలకు పైగా విద్యార్థులు పాల్గోన్నారు. ఎడ్యుకేషన్ విభాగం హెడ్ డాక్టర్ షారోన్ రాజు, డాక్టర్ సిద్దయ్య, ఆచార్య కె.భసవయ్య, ఆచార్య కె. రాజేంధ్రప్రసాద్, ఆచార్య పి.కె. రత్నకుమార్, డాక్టర్ పి. జానకీరామ్, ఆచార్య ఎన్. రామకృష్ణ, ఆచార్య ఎన్. ఎ.డి పాల్, పరిశోధకులు, విద్యార్థులు, తదితరులు పాల్గోన్నారు.












# మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రిబూట్ 2కె23





**ఏయూ న్యూస్, (ఫిబ్రవరి–మార్చి) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో రిబూట్ టుకె 23 ఫెస్ట్‌ను ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె. భట్టి జ్యోతి వెలిగించి ప్రారంబించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.కె.భట్టి మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యం ను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులుఉన్నత స్థానాలు అదిరోహించి నప్పడు ఆకళాశాల ఆచార్యులుకు,మంచి గౌరవం దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా రీబూట్ 2కె23 ని ఘనంగా నిర్వహించడం పట్ల అభినందించారు. సిఎస్ఇ హెడ్ డాక్టర్ బి.ప్రజ్ఞా మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం వస్తున్న పరిజ్ఞానాన్ని అవగతం చేసుకోవాలన్నారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి వర్సిటిలో ఇంక్యుబేషన్ సెంటర్స్, స్టార్టప్స్ కు మంచి ప్రాధాన్యత ఇస్తున్నారని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత తమ కాళ్లపై తాము నిలబడి ఉద్యోగాలు ఇచ్చే స్తాయికి ఎదగాలని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సర్ ఆకాంక్షను నెరవేర్చాలన్నారు. ఇసిఇ హెడ్ డాక్టర్ ఎస్. అరుణ మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు తమ చెప్పిన పాఠ్యాంశాలను అవగతం చేసుకుని మరోసారి మననం చేసుకున్నట్లు అయితే విద్యార్థులకు మంచి ఫలితాలు వస్తాయన్నారు. సి.ఎస్.ఇ, సివిల్ విద్యార్థులు నిర్వధా 2కె23 ఫెస్ట్ నిర్వహించడం పట్ల అభినందించారు. మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేసారు.




















# ఆంధ్రా యూనివర్సిటీలో బయో ఇన్నోవేషన్ ప్రోగ్రాం ప్రారంభం



**ఏయూ న్యూస్, (ఫిబ్రవరి-మార్చి) :** ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థుల లో వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రోత్సహించడానికి బయో ఇన్నోవేషన్ ఇగ్నిషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. విశాఖ సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్-అప్లైడ్ బయోలాజికల్ సైన్సెస్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (T-CABSE) విశాఖపట్నం DPIIT-IPR చైర్ మరియు a-హబ్ ఆంధ్రా యూని వర్సిటీ సహకారంతో AU మరియు AU అనుబంధ కళాశాలల లైఫ్ సైన్సెస్ విద్యార్థుల కోసం మొదటిసారిగా ప్రాక్టికల్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్‌ను రూపొం దించింది. ప్రోగ్రామ్‌కి బయో-ఇన్నోవేషన్ ఇగ్నిషన్ ప్రోగ్రామ్ -2023 (BIIP-2023) అని పేరు పెట్టారు, ఇది వారి సాధారణ క్లాస్‌వర్క్ మరియు ఖాళీ సమ యం తర్వాత ఉత్సాహాన్ని రేకెత్తించడం లక్ష్యంగా పెటు ్టకుంది. సీనియర్ అధ్యాపకులు మరియు పరిశోధకులు తమ వినూత్న ఆలోచనలను కాన్సెప్ట్‌లు, ప్రోటోటైప్ లకు రుజువుగా మార్చడం మరియు వాటిని పేటెంట్లుగా మార్చడం మరియు AU యొక్క ఇంక్యుబేషన్ సౌకర్యాలను ఉపయోగించుకుని వారి వినూత్న ఆలో చనల ఆధారంగా స్టార్టప్‌లను ప్రారంభించడం విచారకరం. ఆవిష్కరణలపై పేటెంట్ హక్కులను పొందడంలో తమ కేంద్రం విద్యార్థులకు మద్దతు నిస్తుందని ప్రొఫెసర్ హెచ్ పురుషోత్తం డిపిఐఐటి-ఐపిఆర్ చైర్ తెలిపారు మరియు స్టార్టప్‌లుగా పరిపక్వం చెందడానికి వాణిజ్యపరంగా సంభావ్య ఆలోచనలకు ఎ-హబ్ ఇంక్యుబేషన్ మద్దతును అంది స్తుందని శ్రీ రవి ఈశ్వరపు అన్నారు. ఈ కార్యక్ర మానికి సంబంధించిన బ్యానర్‌ను ఆంధ్రా యూని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి యూనివర్సిటీ సీనియర్ అధికారుల సమక్షంలో విడుదల చేశారు. సెంటర్ ఫర్ IPR, a-hub మరియు T-CABSE మధ్య సహకార చొరవను వైస్ ఛాన్సలర్ అభినందించారు, ఎందుకంటే ఇది యూనివర్సిటీ క్యాంపస్‌లోని విద్యార్థులలో ఆవిష్కరణ మరియు వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రోత్సహిస్తుంది.

# తెలుగు పరిశోధక విద్యార్థికి అరుదైన గౌరవం



**ఏయూ న్యూస్, (ఫిబ్రవరి-మార్చి) :** ఆంధ్ర విశ్వకళా పరిషత్ తెలుగు విభాగ పరిశోధక విద్యార్థికి అరుదైన గౌరవం ఆంధ్ర విశ్వకళా పరిషత్ తెలుగు విభాగం పరిశోధక విద్యార్థి దేవరకొండ ప్రవీణ్ కుమార్ కు దక్కింది. గత సంవత్సరం నేషనల్ బుక్ ట్రస్ట్ వారు దేశ వ్యాప్తంగా నిర్వహించిన నిర్వహించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవం లో భాగంగా జరిగిన ప్రధానమంత్రి యువ పురస్కార విజేతలలో ఆంధ్రాలో అజ్ఞాత స్వాతంత్ర్య వీరులు - వీర వనితలు అనే అంశం పై దేవరకొండ ప్రవీణ్ కుమార్ విస్తృత పరిశోధన చేసి వెలికితీసిన అంశానికి రాయటం అతని ప్రతిభకు గీటురాయి . కేవలం ఆంధ్ర ప్రదేశ్ నుండి ప్రవీణ్ ఒక్కడే ఆ పురస్కారం అందుకోవడం తెలుగు వారికీ,ఆంధ్ర విశ్వకళా పరిషత్ కు గర్వ కారణం. ఇటువంటి అరుదైన పురస్కారం అందుకున్న విజేతల వ్యాసాలను నేషనల్ బుక్ ట్రస్ట్ వారు పుస్తక రూపంలో తీసుకువచ్చి ఆవిష్కరణ చేసారు. వివిధ ప్రాంతాలనుండి యువ పురస్కారం అందుకున్న వ్యక్తుల చేతే ఆ పుస్తకాలను ఆవిష్కరింపచేయటం మరో విశేషం. న్యూఢిల్లీ లో నేషనల్ బుక్ ట్రస్ట్ డైరెక్టర్ యువరాజ్ మల్లిక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంతర్జాలం ద్వారా ఫ్రెంచి దేశానికి చెందిన నోబెల్ బహుమతి గ్రహీత శ్రీ అన్ని ఫ్రెంచి మినిస్టర్ లెనిన్ ప్రధానమంత్రి యువ పురస్కార గ్రహీతల పుస్తకాలను సమీక్షించి వారిని అభినందించారు. యువ పురస్కార గ్రహీతల ఉపన్యాసాలు జరిగాయి. ఆంధ్ర విశ్వకళా పరిషత్ తెలుగు విభాగ పరిశోధక విద్యార్థి దేవరకొండ ప్రవీణ్ కుమార్ కు ఇటువంటి అరుదైన గౌరవం దక్కినందుకు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు, తెలుగు ఆచార్యులు ఆచార్య వెలమల సిమ్మన్న ,ఆచార్య జి యోహాన్ బాబు, డాక్టర్ అయ్యగారి సీతారత్నం, డాక్టర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ,డాక్టర్ బూసి వెంకటస్వామి,డాక్టర్ కట్టెపోగు రత్నశేఖర్,డాక్టర్ పెండ్యాల లావణ్య, ఎ.వెంకటేశ్వర్లు తదితర్లు అభినందనలు తెలిపారు.

# ఏయూలో క్లీన్ అండ్ గ్రీన్












ఆంధ్రవిశ్వవిద్యాలయం క్యాంపస్ పలు విభాగాలు పరిసర ప్రాంతాల్లో ఎన్నోఏళ్ళుపేరుకు పోయిన చెత్తను తొలగించి క్లీన్ క్యాంపస్ గా తీర్చిదిద్దుతున్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సూచనలు మేరకు శానిటేషన్ డీన్ డాక్టర్ ఉజ్వలకుమార్ ఘటక్ పలు విబాగాలు వద్ద నున్న చెత్తను తొలగించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పంప్ హౌస్, ఏయూమెయిన్ గేట్ క్యాంటిన్ బ్యాక్ సైడ్, ఎకనామిక్స్ బిల్డింగ్ వద్ద, కృష్ణాలైబ్రరీవద్ద, జియో ఫిజిక్స్,ఫిజిక్స్,తదితర ప్రాంతాల్లో బుసెస్స్ క్లీన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అలాగే ఎన్. 1 ఎ.న. 2 టు మెస్ వద్ద ఐఐఎం, తదితర ప్రాంతాల్లో డస్ట్‌బిన్స్ ఏర్పాటు చేసారు. క్యాంపస్ ఇప్పటికే ప్లాస్టిక్ వాడకం కూడా నిషేదించినట్లు డాక్టర్ ఉజ్వల్ తెలిపారు.





## ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధికి సహకారం అవసరం

ఏయూ న్యూస్, ఫిబ్రవరి– మార్చి: ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఎడ్యునెట్ ఫౌండేషన్ గవర్నమెంట్ రిలేషన్స్–పార్ట్నర్‌షిప్స్ విభాగాధిపతి నిధి జైన్ సందర్శించారు. శనివారం ఉదయం ఏఐసిటిఈ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ సమక్షంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విభిన్న రంగాలలో బోధన, పరిశోధన, స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాలను అభివృద్ధి చేస్తున్న విధానం వీసీ స్వయంగా వివరించారు. ఈ ప్రక్రియలో ఏయూకు సహకారంను పూర్వ విద్యార్థులు, దాతలు అందించాలని కోరారు. సంస్థ సామాజిక బాధ్యతగా ఏయూలో మౌళిక వసతుల కల్పనలో తోడ్పాటును అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఏయూ తరపున నిధిజైన్‌ను సత్కరించారు.



## తత్వ శాస్త్రంలో భారతీయ సంస్కృతిపై ఉపన్యాసం




ఏయూ న్యూస్, ఫిబ్రవరి– మార్చి: ఆంధ్ర విశ్వవిద్యాల యం తత్వశాస్త్రవిభాగంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలాసఫీ రీసెర్చ్ న్యూ ఢిల్లీ వారి సహకారంతో "భారతీయ సంస్కృతికి అరవింద్ని దృక్పథం" అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో అతిథిగా ఆంధ్రవిశ్వవిద్యాలయం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ. నరసింహ రావు పాల్గొన్నారు. ప్రధాన ఉపన్యాస కులు లుగా ఐ సి పి ఆర్ సీనియర్ ఫెలో విశ్రాంతి ఆచార్యలు కే.ఆర్ .రజిని పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా తత్వ శాస్త్ర విభాగ




అదిపతి ఆచార్య వానపల్లి వెంకట్రావు వ్యవహరించారు. ఆధునిక సమాజంలో ఉన్న మానవ సమస్యలను అధిగమిం చడానికి పూర్ణ యోగా ను ప్రజలందరూ అలవాటు చేసుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. యోగ సాధన ద్వారా విలువలతో ఉన్న జీవన విధానం అలవడు తుందని తెలియజేశారు. విద్యార్థులు అరవిందుని యొక్క దివ్యమైన జీవన విధానాన్ని గూర్చి అధ్యయనం చేయాలని, భారతీయ జీవన విధానంలోనే అంతర్గతమైన దివ్యత్వంపై మానవునికి అనుభవాలను చేకూరుస్తుందని తెలియజేశారు. ముఖ్యఅతిథి ఆచార్య ఎ.నరసింహారావు మాట్లాడుతూ తత్వశాస్త్ర అధ్యయనం అన్నది మానవుని దినచర్యలో భాగం కావాలని, ధ్యానం ద్వారా మానవులు తమను తాము అర్థం చేసుకోగలుగు తారనితెలిపారు. ప్రపంచంలో ఏ దేశానికి లేని తాత్విక సంపద మన దేశం కు ఉంది అని ప్రపంచ దేశాలు భారతీయ సంస్కృతి పై ఆసక్తి చూపి స్తున్నాయని తెలిపారు. తాత్విక సలహాలు ద్వారానే మానవుల దైనందిన జవితంలోని సమస్యలుకు పరిష్కా రం కనుక్కోవడం సాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు మ్ వి క్రిష్ణయ్య ఆచార్య రవిబాబు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గన్నారు.

## ఏయూ ఫైన్ఆర్ట్స్ లో వేస్టేజ్ తో కళాఖండాలు తయారీపై వర్క్‌షాప్



ఏయూ న్యూస్, ఫిబ్రవరి– మార్చి: ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఫైన్ ఆర్ట్స్ విభాగంలో ఈనెల 4 నుంచి అరటి ఆకుల వేస్టేజ్‌తో పేపర్ తయారీ వర్క్‌షాప్ ను విద్యార్థులకు నిర్వహిస్తున్నారు. ఈసందర్భ ంగా ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. నరసింహారావు ముఖ్యఅతిథిగా పాల్గోని వర్క్‌షాప్ ను ప్రారంబించారు. అనంతరం మాట్లాడుతూ స్థానికంగా లభ్యమయ్యే వివిధ మెటీరియల్ వివిధ పేపర్లు, కళాఖండాలు ఏయూ ఫైన్ ఆర్ట్స్ విధ్యార్థులు తయారు చేయడం పట్ల అభినందించారు.ప్రస్తుతం వారం రోజులు పాటు అరటి ఆకులు వేస్టేజ్ తో పేపర్ తయారీపై శిక్షణ ఏర్పాటు చేసిన ఫైన్ ఆర్ట్స్ విభాగం హెడ్ డాక్టర్ సింహాచలం ను ప్రిన్సిపాల్ అనందించారు. ఎప్పటికప్పుడు నూతన పరిజ్ఞానంతో ప్రపంచం ముందుకు వెలుతున్న సమయంలో ఇలాంటి ఆలోచనలు చాలా అసరమన్నారు. అరటి డోప్పలు తో పేపర్ తయారు చేయు విధానం చాలా సులువని నిరూపించారన్నారు. విభాగం హెడ్ డాక్టర్ సింహాచలం మాట్లాడుతూ అరటి డోప్పలు ముందుకు చిన్న చిన్న ముక్కలు కటింగ్ చేసి ఆరబెట్టాలని, అనంతరం వాటిని గ్రైండ్ చేసి ముద్దగా తయారు చేసి నీటిలో వేసి జల్లడతో తీసి బల్లలపై వేసి పల్చగా చేసి వాటిని ప్రోసెస్ ప్రకారం పేపర్ తయారీకి ఉపయోగించడం, కళాఖండాలు తయారు చేయడం జరుగు తుందన్నారు. విద్యార్థులు ఇలాంటి సృజనత్మకమైన విషయాలపై తర్ఫీదు అవసరంగా తెలిపారు. శిక్షణకులు జిత రవీంద్రరెడ్డి, వి. రమేష్ తదితరులు ఉన్నారు.









Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422